## బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి..

# అభివృద్ధికి బాటలు వేయండి

**ఎంపీ నామా నాగేశ్వరరావు**

అశ్వారావుపేట, అక్టోబర్ 29: వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టి ప్రజలు అభివృద్ధికి బాటలు వేయాలని ఎంపీ నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అశ్వారావుపేట మండల పరిధిలోని వినాయకపురంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సమస్యలతో సహవాసం చేశారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించారన్నారు. రాష్ట్రం వస్తే చిమ్మ చీకట్లేనని నాటి ఆంధ్రా పాలకులు అవహేళన చేశారని గుర్తుచేశారు. కానీ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఏమీ చేయలేదని మండిపడ్డారు. నాడు కరువు కాటకాలు ఉండేవని, ప్రజలు బతుకు దెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే రాష్ట్రం సుభిక్షంగా మారిందన్నారు. రైతులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకే సీఎం కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ రావు జోగేశ్వరరావు, జడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, వైస్ ఎంపీపీ చిట్లూరి ఫణీంద్ర, బీఆర్ఎస్ నాయకులు డీకేఎం మహీపాల్, కోటగిరి సీతారామస్వామి, యూఎస్ ప్రకాశ్‌రావు, బిర్రం వెంకటేశ్వరరావు, నల్లపు లీలాప్రసాద్, జుజ్జూరు వెంకన్నబాబు, మందపాటి రాజమోహన్‌రెడ్డి, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, మారుతి లలిత, పొడియం సత్యవతి, నారం రాజశేఖర్, నార్లపాటి రాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

**సీఎం కేసీఆర్ సహకారంతో 'పేట' అభివృద్ధి:**

- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేపినట్లు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. గృహలక్ష్మి ద్వారా గూడు లేని పేదలకు ఆర్థిక భరోసా దొరికిందన్నారు. పార్టీ క్యాడర్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానన్నారు. నియోజకవర్గంలో 10 వేల మంది గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

మండలంలోని తిరుమలకుంట, తిరుమలకుంట కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి, అనీల్, మడకం నాగులు ఆదివారం ఎంపీ నామా, ఎమ్మెల్యే మెచ్చా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి ఎంపీ పార్టీలోకి ఆహ్వానించారు.

# కదిలింది 'కందాళ' ప్రచార రథం

- క్యాంపు కార్యాలయంలో తిలకం దిద్దిన సతీమణి విజయమ్మ
- సొంతూరులో తల్లిదండ్రులు, సోదరుడి సమాధుల వద్ద శ్రద్ధాంజలి

కూసుమంచి, అక్టోబర్ 29: బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రచార రథం కదిలింది. అధికారికంగా తొలిరోజు ప్రచారానికి ఆదివారం ఆయన శ్రీకారం చుట్టారు. తొలుత ఖమ్మం రూరల్ మండలంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన సతీమణి విజయమ్మ ఆయనకు తిలకందిద్ది పంపారు. అక్కడి నుంచి బయలుదేరి రెడ్డిపల్లిలోని మారెమ్మతల్లిని దర్శించుకున్న కందాళ.. సొంత గ్రామమైన కూసుమంచి మండలం రాజుపేటలోని ఆలయంలోనూ పూజలు చేశారు. ఇదే గ్రామంలోని తన తల్లిదండ్రులు, తమ్ముడి సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అక్కడి నుంచి నేరుగా మునిగేపల్లి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గతంలోనూ ఇదే గ్రామం నుంచి ప్రచారం ప్రారంభించగా.. ఈసారి కూడా అదే ఆనవాయితీని కొనసాగించారు. రాజుపేట, మునిగేపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయన ఘన స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులు తోడు రాగా.. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు కలిసి వచ్చి మొదటిరోజు ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ టికెట్ ఖరారైన రోజు నుంచి వివిధ గ్రామాల్లో పర్యటించినప్పటికీ అధికారిక ప్రచారం మాత్రం ఆదివారం నుంచే మొదలుపెట్టారు.



రాజుపేటలో తల్లిదండ్రులు, సోదరుడి సమాధుల వద్ద ఎమ్మెల్యే కందాళ శ్రద్ధాంజలి

**గతంలో 17 రోజులు.. ఇప్పుడు 31 రోజులు..**

గత ఎన్నికల సమయంలో కేవలం 17 రోజుల ముందు ప్రచారాన్ని ప్రారంభించిన కందాళ.. ఈ సారి 31 రోజుల ముందే శ్రీకారం చుట్టారు. గత ఎన్నికల సమయంలో పోలింగ్ ముందు ఎన్నికల కోడ్, నామినేషన్ రోజు, పండుగ రోజు పోను కేవలం 14 రోజులు మాత్రమే ప్రచారం చేశారు. సమయం లేకపోవడంతో 150 గ్రామాలకు గాను 110 గ్రామాల్లో మాత్రమే ప్రచారం చేశారు. ఈ సారి మాత్రం అన్ని గ్రామాల్లోనూ తిరిగేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే కందాళను గెలిపిస్తే నియోజకవర్గమంతటికీ దళితబంధును ప్రకటిస్తామన్న సీఎం కేసీఆర్ హామీని బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

**మ్యానిఫెస్టోపై విస్తృత ప్రచారం..**

ఎమ్మెల్యే కందాళ.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు తన సొంత సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. మొదటి రోజు మునిగేపల్లి, అగ్రహారం, లోక్యాతండా, కోక్యాతండా, గట్టుసింగారం గ్రామాల్లో ప్రచారం సాగించారు. మ్యానిఫెస్టోలోని ప్రతి ఇంటికీ రూ.5 లక్షల బీమా, ప్రతి కుటుంబానికీ సన్న బియ్యం పంపిణీ, రైతుబంధు పెంపు, ఆసరా పింఛన్ల పెంపు, రూ.15 లక్షలకు ఆరోగ్యశ్రీ బీమా పెంపు, రూ.400కే వంట గ్యాస్, పేదలకు ఇండ్ల స్థలాలు వంటి హామీలను వివరించారు. ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ, కుమార్తె దీప్తి, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎస్.ఉపేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, మరికంటి ధనలక్ష్మి, రామసహాయం బాలకృష్ణారెడ్డి, ఇంటూరి బేబి, ఇంటూరి శేఖర్, బాణోత్ శ్రీనివాస్, బెల్లం వేణు, వేముల వీరయ్య, ఉన్నం బ్రహ్మయ్య, పాషబోయిన వీరన్న, యండపల్లి వరప్రసాద్, నంబూరి శాంత, బోడా మంగీలాల్, వజ్జా రమ్య, కందాళ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలు

**బీఆర్ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల**

మధిర, అక్టోబర్ 29: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలని బీఆర్ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లేనన్నారు. ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మధిర పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు సొంత పదవుల మీదే ఆలోచన అని మండిపడ్డారు. మరోసారి ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడుతుందన్నారు. ఆరు గ్యారెంటీల స్కీములతో కాంగ్రెస్ పారీ నాయకులు ప్రజల మధ్యకు వస్తారన్నారు. వారి మాటలు ప్రజలు నమ్మొద్దన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా తనకు సీఎం కేసీఆర్ బాధ్యతలు అప్పగించారని, ఒకవైపు ఆ పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు మధిర ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన పలువురికి గులాబీ కండువాలు కప్పి కమల్‌రాజు పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచారంలో పార్టీ నాయకులు శీలం విద్యాలత, అరిగె శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, కరివేద సుధాకర్, యన్నంశెట్టి అప్పారావు, బిక్కి కృష్ణప్రసాద్, గుగులోతు కృష్ణ, నరసింహారావు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల

## బీఆర్ఎస్‌లోకి 150 కుటుంబాలు



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మం, అక్టోబర్ 29: ఖమ్మం నగరం 15వ డివిజన్ అల్లిపురం, కొత్తగూడెంలో పలు పార్టీలకు చెందిన 150 కుటుంబాలు ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు భీరెడ్డి నాగచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ మేరకు మమత ఆసుపత్రి పరిధిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి అజయ్‌కుమార్ పార్టీలో చేరిన వారికి దిశానిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

## సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 29: కల్లూరులో వచ్చే నెల 1న జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను నాయకులు, ప్రజలు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో కోట్లాది రూపాయలు తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలతో పాటు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోనూ ప్రజలకు వివరించాలని సూచించారు. ఇప్పటికే పార్టీ బూత్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి సభకు భారగా ప్రజలకు తరలించాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మునిసిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, కంటే నాగమణి, వల్లభనేని పవన్, చాంద్‌పాషా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రఫీ, కార్యదర్శి మల్లూరు అంకమరాజు, నాయకులు చల్లగుళ్ల కృష్ణయ్య, నర్సింహారెడ్డి, రంగారావు, మాధురి మధు పాల్గొన్నారు.

## అండగా ఉంటా.. ఎన్నికల్లో గెలిపించండి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా**

చుంచుపల్లి, అక్టోబర్ 29: 'మీకు నేను అండగా ఉంటా. ఎవరూ అధైర్యపడొద్దు. ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తా..' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ కార్మికవాడల్లో పర్యటించారు. తొలుత రుద్రంపూర్ శ్రీసీతారామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రంపూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. సింగరేణీయులు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616